విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా



నన్నురాజకీయంగా నిర్వీర్యం చేయాలని చూస్తున్నారు:ఆనం

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: నెల్లూరులోనిఆనం నివాసంలో జరిగిన ఆత్మీయ సమావేశంలోప్రస్తుత రాజకీయ పరిస్థితులపై ఆనం రామనారాయణరెడ్డి తనపై అభిమానం చూపే వారితోతో సమాలోచనలు చేశారుఈ సందర్భంగా ఆనంరామనారాయణరెడ్డి మాట్లాడుతూనన్నురాజకీయంగాలేకుండా నిర్వీర్యం చేయాలనిచూస్తున్నారు. తాను 40 ఏళ్లుగా రాజకీయాలలో ఎన్నో ఎత్తు పల్లాలు చూసాను, నిన్న ఒక మీడియా సమావేశంలో నా బిడ్డ గురించి మాట్లాడారు. అభివృద్ధిలో బాగం అవ్వాలని,పది రూపాయలు మిగులుతాయి అని ఎంతో మంది ప్రభుత్వాన్ని నమ్మి లక్షల రూపాయలు వెచ్చించి వడ్డీకి తెచ్చి,అప్పులు చేసి,భార్యల బంగారం తకాట్టు పెట్టి మరీ సచివాలయ భవనాలు,రోడ్లు కొన్ని కాంట్రాక్ట్ పనులు చేశారు. వారికి ప్రభుత్వం నుండి బిల్లులు రాక అపుల బాధతో ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చిందన్నారు. వెంకటగిరి నియోజకవర్గం లోని రాపూరు మండల అధ్యక్షులు చెన్ను బాల కృష్ణా రెడ్డి, పెంచలకోన దేవస్థానం చైర్మన్,సర్పంచ్ లు,ఎంపీటీసీలు ఇతర కొంత మంది తనను కలిసి వారి పరిస్థితులు తెలియ చేశారు. వెంకటగిరి నియోజకవర్గంలో 107 సచివాలయాలు ఉన్నాయి. వైకాపా పార్టీ రాపూరు మండల కన్వీనర్ చెన్ను బాలకృష్ణ రెడ్డి మాట్లాడుతూ 50 సంవత్సరాలుగా రాజకీయాలు చేస్తున్నానని ఇలాంటి పరిస్థితులు ఎప్పుడూ చూడలేదని మేము ఎప్పుడూ ఆనం వెంటే వుంటామని గత ఎన్నికల్లో పార్టీ అభ్యర్థిగా ఆనం ను గెలిపించుకోవడానికి ఎంతో కష్టపడి అలాంటిది సొంత పార్టీలో ఉంటూ కూడా తమని అంటరానితనం వారి లాగా చూస్తున్నారని ఇలాంటి పరిస్థితుల్లో ఏమి చేయాలి అనే విషయాల గురించి మాట్లాడడానికి ఆనం దగ్గరకు వచ్చామని కొంతమంది వెంకటగిరి నియోజకవర్గ వైసిపి నాయకులు ప్రజల సుదీర్ఘ కల అయిన ఎస్ఎస్ కెనాల్ గురించి అలాగే ఇతర అభివృద్ధి పనుల గురించి మాత్రమే ప్రభుత్వానికి తెలియజేయాలనే ఉద్దేశంతో ఆనం బహిరంగంగా మాట్లాడి ఉంటారని దాన్ని తప్పుగా అర్థం చేసుకోవడం ఎంతవరకు సమంజసం అని చెన్ను బాలకృష్ణ రెడ్డి పరోక్షంగా ప్రభుత్వాన్ని నిలదీశారు.

విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి

విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో: రాష్ట్రవ్యవసాయ సహకార శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి క్యాంప్ ఆఫీస్ నందు విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ డైరీ క్యాలెండర్ మరియు టేబుల్ క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వైయస్సార్ విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ డైరీ ఆవిష్కరించడం చాలా మంచి పరిమాణం అని ఈ సందర్భంగా వైయస్సార్ యూనియన్ నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు. యూనియన్ బలోపేతానికి సమస్యలు ఏమైనా ఉన్న తన దృష్టికి తీసుకొని వస్తే సహకరిస్తారని తెలిపారు. తర్వాత వైఎస్సార్ విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా సెక్రటరీ జి.వి.శివయ్య మాట్లాడుతూ మినిస్టర్ ద్వారా ఈ డైరీ ఆవిష్కరణ చేసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. డైరీ ఆవిష్కరణ అనంతరం విద్యుత్ భవన్లో విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ బి.వెంకటసుబ్బయ్య కి సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ శ్రీనివాసులుకి ఎనర్జీ ఆడిట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బెనర్జీకి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రూరల్ జయకృష్ణా రెడ్డికి విజిలెన్స్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరెడ్డికి మర్యాదపూర్వకంగా డైరీ మరియు క్యాలెండర్‌ను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రీజినల్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు రూరల్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు సురేందర్ రెడ్డి సాంబశివరావు టౌన్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు సురేష్ బాబు, షరీఫ్ మరియు సెంట్రల్ యూనిట్ సెక్రటరీ కార్తీక్ మరియు నాయకులు సభ్యులు పాల్గొన్నారు.

జగన్ సర్కార్ ఇచ్చిన గృహ హక్కు పత్రాలు చెల్లడం లేదు

నెల్లూరు టీడీపీ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి

విశాలాంధ్ర-కోవూరు: వైసిపి ప్రభుత్వం ఇచ్చిన జగనన్న సంపూర్ణ గృహ హక్కు పత్రాలు రిజిస్ట్రేషన్ కార్యాలయంలో చెల్లడం లేదని, పైగా అధికారులకు టార్గెట్ లు పెట్టి, పనులు చేసినకూడ రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు ప్రభుత్వం దేనిపై ఆదేశాలు ఇవ్వనందున చెల్లుబాటు కాలేదని నెల్లూరు టీడీపీ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి ఆరోపించారు. కోవూరు లో శుక్రవారం టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ, ప్రతి లబ్ధి దారుడు వద్ద ఓటీయస్ పేరుతో డబ్బులు కట్టించుకొని మోసం చేసిన ప్రభుత్వంకు ఈ దపా ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెపుతారని అన్నారు. ఇప్పటికైనా తక్షణమే చెల్లు బాటు అయ్యో విదంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. ఇంత వరకు రాష్ట్ర ములో ఏ ముఖ్య మంత్రులు ఇలాంటి చర్యలకు పాల్పడలేదని గుర్తు చేసారు ప్రజలు ను ఈ సాకుతో మభ్య పెట్టి వసూళ్లు చేసారనే వాదన ప్రజల్లో కూడా ఉందని అన్నారు. ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు, జొన్నాదుల రవి కుమార్ ఇంటూరు విజయ, ఇందూపూరు మురళి, బుధవరపుశివకుమార్, పోలు దాసు శ్రీనివాసులు గుంజి శ్రీహరి, సజ్జ, అశోక్, వల్లెపు తదితరులు పాల్గొన్నారు.

రమణయ్య కుటుంబానికి పార్టీ అండగా వుంటుంది

విశాలాంధ్ర-కొండాపురం: మండలం కొమ్మి గ్రామం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మద్దెల రమణయ్య కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని చెరుకూరి నవీన్ టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి అన్నారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మద్దెల రమణయ్య ఇటీవల గుండెపోటుతో చనిపోవడంతో ఉదయగిరి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు బొల్లినేని వెంకట రామారావు దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. రామారావు వెంటనే స్పందించి ఆ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ సంక్షేమ నిధి ద్వారా ఆర్థిక సహాయం చేయాలని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయానికి సమాచారం ఇచ్చారు. ఈరోజు టిడిపి కేంద్ర కార్యాలయంలో బొల్లినేని రామారావు సూచన మేరకు మాజీ ముఖ్యమంత్రి తెదేపా అధినేత నారా చంద్రబాబు నాయుడుని కలిసి ఆ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ ద్వారా ఆర్థిక సహాయం చేయాలని కోరడం జరిగింది. ఈ విషయంపై వెంటనే స్పందించిన చంద్రబాబు నాయుడు వారి కుటుంబానికి తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని తెలియజేశారు. వెంటనే స్పందించి భరోసా ఇచ్చిన నాయకులు చంద్రబాబు నాయుడుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిజేశారు.

ఈ నెల 11 న నేషనల్ లోక్ అదాలత్

జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సి.యామిని

విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో: ఈనెల 11వ తేదీన శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా లోని అన్ని న్యాయస్థానంలో నేషనల్ లోక్ అదాలత్ జరుతుందని జిల్లా సేవాదికార సంస్థ అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సి. యామిని శు క్రవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ లోక్ అదాలత్ లో జిల్లాలోని న్యాయస్థానాలలో ఉన్న పెండింగ్ కేసులు సివిల్, చెక్ బౌన్స్, బ్యాంకింగ్ ,మోటర్ ప్రమాదాల కేసులు, కుటుంబ తగాదాలు (విడాకులు కేసులు కాకుండా)పారిశ్రామిక వివాదాలు రాజీ పడదగ్గ క్రిమినల్ కేసులు పరిష్కరించుకోవచ్చని భారత ప్రధాన న్యాయమూర్తి ప్యాట్రన్ ఇన్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ జాతీయ న్యాయ సేవాధికార సంస్థ న్యూఢిల్లీ ఆంధ్రప్రదేశ్ ప్రధాన న్యాయమూర్తి రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ వారి ఆదేశాల మేరకు నెల్లూరు జిల్లాలో నేషనల్ లోక అదాలత్ ఈనెల 11వ తేదీ శనివారం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి ఎం శ్రీనివాసులు నాయక్ ఆధ్వర్యంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ నెల్లూరు 9 మండల న్యాయ సేవాధికార సంఘ ఐన కోవూరు,కావలి ,గూడూరు, వెంకటగిరి, ఆత్మకూరు కోట,ఉదయగిరి ,సూళ్లూరుపేట, నాయుడుపేట నందు ఈ లోకదాల నిర్వహించ బడుతుందనిలోక్ అదాలత్ వల్ల ప్రజలకు త్వరితగతిన న్యాయం పొందే అవకాశం మరియు కోర్టు ఖర్చులు మరియు విలువైన సమయాన్ని కూడా ఆదా చేసుకోవచ్చు అని ఆమె సూచించారు. అంతేకాక లోక్ అదాలత్ ఇచ్చే తీర్పు అప్పీలు కూడా ఉండదని స్పష్టం చేశారు.అందువల్ల వివాదాలు శాశ్వత పరిష్కారానికి నోచుకుంటాయని ఆమెపేర్కొన్నారు.

రహంతుల్లాను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర - కావలి : పట్టణంలోని కచ్చేరిమిట్టకు చెందిన మాజీ మంత్రి కలికి యానాది రెడ్డి శిష్యుడు, మాజీ కౌన్సిలర్ రంతుల్లా సతీమణి అకాల మరణం చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి రంతుల్లా ని పరామర్శించారు. రంతుల్లా కుటుంబానికి అన్ని విధాల తోడుంటానని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాలవెల్లి పద్మనాభ రెడ్డి, బత్తుల నాగేశ్వరరావు, గుండ్లపల్లి మురళి యాదవ్, దద్దాల ప్రభాకర్ గౌడ్, కే.గోపీకృష్ణ, అప్పల కళ్యాణ్ చక్రవర్తి, చీకటి నాగేంద్ర, మల్లికార్జున చౌదరి, తిరుమల్ రెడ్డి పాల్గొన్నారు.

పేద బడుగు వర్గాలకు జగనన్న విదేశీ విద్యా దీవెన:కలెక్టర్

విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో : గొప్పింటి బిడ్డలకే సొంతమైన విదేశీ విద్యను ప్రతిభా పాటవాలు కల్గిన పేద బడుగు వర్గాలకు సంపూర్ణంగా అందించాలనే దృఢ సంకల్పంతో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న విదేశీ విద్యా దీవెన పథకాన్ని అందిపుచ్చుకుని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ విద్యార్థులకు సూచించారు.శుక్రవారం తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయం నుంచి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జగనన్న విదేశీ విద్యా దీవెన కార్యక్రమాన్ని వర్చువల్ గా ప్రారంభించగా, నెల్లూరు కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణం నుంచి ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి, జడ్పీ చైర్మన్ ఆనం అరుణమ్మ, జిల్లా కలెక్టర్ చక్రధర్ బాబు, అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కెవిఎన్ చక్రధర్ బాబు మాట్లాడుతూ అత్యంత ప్రతిభ కల్గి పేదరికంతో విదేశీ విద్యను చదవలేకపోయామనే బాధ ఇకపై ఏ పేద విద్యార్థికి కలుగకూడదనే ఉన్నత ఆశయంతో జగనన్న విదేశీ విద్య పథకం ప్రవేశ పెట్టారని, విద్యార్థులకు అవసరమయ్యే విమాన, వీసా, అడ్మిషన్ ఖర్చులను పూర్తిగా ప్రభుత్వమే భరిస్తుందన్నారు. నాలుగు విడతలుగా ఫీజులను ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు. విదేశాల్లో విద్యను అభ్యసించాలని కోరిక ఉన్న విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని జిల్లాకు, రాష్ట్రానికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో మొదటి 100 యూనివర్సిటీల్లో ర్యాంకు పొందిన విద్యార్థులకు 100 శాతం అనగా కోటి రూపాయలకు పైగా ఫీజును ప్రభుత్వమే చెల్లిస్తుందని, వంద నుంచి 200 లోపు యూనివర్సిటీలో ర్యాంకు పొందిన విద్యార్థులకు 50 శాతం అనగా 75 లక్షల వరకు ప్రభుత్వం పూర్తి ఉచితంగా నాలుగు వాయిదాలలో చెల్లిస్తుందని చెప్పారు. గతంలో అనేక నిబంధనలు పెట్టి కొంతమంది విద్యార్థులకు మాత్రమే 10 లక్షల రూపాయలు లోపు చెల్లించే వారని, అలాంటి విధానాలకు స్వస్తి పలుకుతూ ఎంతమంది విద్యార్థులకైనా, ఎంత ఖర్చైనా భరిస్తూ పారదర్శకంగా జగనన్న విదేశీ విద్యా దీవెన పథకాన్ని ముఖ్యమంత్రి అమలు చేయడం విద్యార్థులకు ఒక వరం లాంటిదని చెప్పారు. జడ్పీ చైర్పర్సన్ ఆనం అరుణమ్మ మాట్లాడుతూ చదువుకుంటే కుటుంబం మొత్తం బాగుపడుతుందనేది నిన్నటి మాటయని, జగనన్న విదేశీ విద్యా దీవెన పథకం తో తరతరాలు బాగుపడే అరుదైన అవకాశం విద్యార్థులకు లభించిందన్నారు. విద్యాభివృద్ధికి ముఖ్యమంత్రి పెద్దపీట వేసుకున్నారని, విదేశాలు చదువుకోవాలనే ఆసక్తి ఉన్న విద్యార్థులందరూ ముఖ్యమంత్రి కల్పించినా ఈ గొప్ప అవకాశాన్ని వినియోగించుకుని ఉన్నతంగా రాణించాలని ఆమె ఆకాంక్షించారు. అనంతరం ముఖ్యమంత్రి బటన్ నొక్కి జగనన్న విదేశీ విద్య మొదటి విడత నగదును జమ చేశారు.తదుపరి జిల్లా నుంచి విదేశాల్లో విద్యనుభ్యసించేందుకు దరఖాస్తు చేసుకున్న 8 మంది విద్యార్థులకు రూ. 63,78,693 ల మెగా చెక్కును కలెక్టర్, ప్రజా ప్రతినిధులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి కనకదుర్గ భవాని, బీసీ వెల్ఫేర్ అధికారి వెంకటయ్య, అధికారులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నియోజకవర్గంలో కోట్ల రూపాయల గ్రావెల్ దోపిడీ

- గ్రావెల్ మాఫియాకు అధికార పార్టీ నాయకుల అండ
- రుద్రకోట కొండను పరిశీలించిన జనసేన నాయకులు సిద్దు, తోట శేషయ్య

విశాలాంధ్ర - కావలి : నియోజకవర్గంలో కోట్ల రూపాయల గ్రావెల్ దోపిడీ జరుగుతుందని, పట్టించుకోవలసిన అధికారులు చోద్యం చూస్తున్నారని జనసేన నాయకులు సిద్దు, తోట శేషయ్య విమర్శించారు. శుక్రవారం కావలి రూరల్ మండలం రుద్రకోట లోని గ్రావెల్ కొండను పరిశీలించారు. కొండ మొత్తం కరిగి నేల మట్టం రావడం చూసి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కావలి నియోజకవర్గంలో దగదర్తి, కావలి, బోగోలు, అల్లూరు మండలాల్లో అక్రమంగా గ్రావెల్ తరలిస్తున్నారన్నారు. గ్రావెల్ తరలింపుకు ఇప్పటి వరకు మండలాల వారీగా ఎంతమంది అనుమతులు తీసుకున్నారో అధికారులు బయటపెట్టాలని, కావలి పట్టణంలో వేసిన వందల ఎకరాల లే-అవుట్లకు గ్రావెల్ ఎక్కడ నుంచి వచ్చింది, ఎంత మేర ప్రభుత్వానికి సీనరేజ్ చెల్లించారో బయటపెట్టాలన్నారు. రైతులు పొలాల్లోకి వెళ్లే బాటను సైతం తవ్వేశారని మండిపడ్డారు. గ్రావెల్ తరలింపు కేవలం పగలు మాత్రమే తరలించాలని చట్టం చెబుతుందని, రాత్రిళ్ళు గ్రావెల్ తరలిస్తున్నా ఎందుకు వారిపై అధికారులు చర్యలు తీసుకోవడం లేదో చెప్పాలన్నారు. అక్రమ గ్రావెల్ తరలింపుపై రెవెన్యూ, మైనింగ్, పోలీసు శాఖ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో ప్రజలకు చెప్పాలన్నారు. కొండలను సైతం కరిగిస్తున్నా ఎందుకు వారిపై చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. గ్రావెల్ మాఫియా మొత్తం వైసీపీ నాయకుల ఆధ్వర్యంలో జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కిషోర్ బాబు, బ్రహ్మయ్య, వాహిద్, విష్ణు, మోహిద్, రామ్ ప్రసాద్, ప్రవీణ్, మల్లి, సాగర్, రుద్రకోట, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సంక్షేమ పాలనను గడప గడపకు విస్తరించాలి : ఎమ్మెల్యే మేకపాటి

విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పార్టీలకు అతీతంగా అందచేస్తున్న సంక్షేమ పాలనను ప్రతి గడపకు తెలియచేసేలా గృహ సారధులు పని చేయాలని గృహ సారధులకు శిక్షణా సమావేశం ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం మండల కేంద్రమైన సంగంలోని తుంగా దయాకర్ రెడ్డి కళ్యాణ మండపంలో నియోజకవర్గ పరిశీలకులు గురుమోహన్ తో కలసి గృహ సారధులకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నవరత్నాల పథకాల ద్వారా ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను అందచేస్తున్నారని, ఆ సంక్షేమ పథకాలను ప్రజలందరికి వివరించేలా సచివాలయ కన్వీనర్లు, గృహ సారధులు పనిచేయాలని అన్నారు.అధికారంలోకి వచ్చిన తరువాత తాను ఇచ్చిన హామిలను అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు.ప్రతి కుటుంబానికి రూ.లక్ష నుండి రూ.4 లక్షల వరకు సంక్షేమ పథకాల ద్వారా అందించారన్నారు.గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా తాను నియోజకవర్గంలోని పలు గ్రామాలలో పర్యటించిన సమయంలో ముఖ్యమంత్రి అందచేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించానని, ప్రతి ఒక్కరూ జగనన్న ఆశీర్వదిస్తున్నారని పేర్కొను.కొత్తగా సచివాలయ పరిధిలో కన్వీనర్లు, గృహ సారధుల వ్యవస్థలను తీసుకొచ్చిన ప్రభుత్వం ప్రజలకు మరింత మేలు చేసేందుకు కార్యాచరణ పట్టిందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేసి వైఎస్సా కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలన్నారు. నియోజకవర్గ పరిశీలకుడు గురుమోహన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వాలంటీర్లు చక్కగా విధులు నిర్వహిస్తున్నారని, ప్రతి ఒక్కరికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అందచేస్తున్న సంక్షేమ పథకాలు చేరవేయడంలో కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.వాలంటీర్లు, గృహ సారధులు సమిష్టిగా కృషి చేసి ప్రతి ఒక్కరూ జగనన్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయాలని సూచించారు.ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని సూచించారు.

వైకుంఠపురం ప్రజల సమస్యలపై దృష్టి పెట్టండి:టిడిపి

విశాలాంధ్ర - కావలి : పట్టణంలోని 38వ వార్డులో ప్రజల సమస్యలపై దృష్టి పెట్టాలని కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి మాలేపాటి సుబ్బానాయుడు ప్రశ్నించారు. శుక్రవారం ఆయన 38వ వార్డులో ఇదేమి ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలతో మమేకమై వార్డులోని సమస్యలపై దృష్టి సారించారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు కావస్తున్న చేసింది ఏమీ లేదని, రోడ్లు అస్తవ్యస్తం చేసి ఇసుక, గ్రావెల్ రకరకాలుగా దోచుకోవటం సరిపోయిందన్నారు. కనీసం రోడ్డు వేసిన దాఖలాలు లేవని, గతంలో టిడిపి అధికారంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి తప్ప వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత వీధి దీపాలు కూడా వేసిన పరిస్థితి లేదని చెప్పారు. రాష్ట్రంలో సైకో పాలన పోయి సైకిల్ పాలన రావాలని నినాదాలు చేశారు. వార్డులోని చిన్నారులకు చాక్లెట్లు పంచుతూ, చిరు వ్యాపారస్తుల అంగడి వద్ద సరదాగా మాట్లాడుతూ వీధినంత సందడిమయం చేశారు. తీవ్ర స్థాయిలో ఉన్న డ్రైనేజీ సమస్యపై ప్రజలు సుబ్బానాయుడు దృష్టికి తీసుకురాగా వాటిని ఉద్దేశించి సుబ్బానాయుడు మాట్లాడుతూ అన్నపు గుంటను గతంలో పరిశీలించడం జరిగిందని, ఆ సమస్యపై మున్సిపల్ అధికారులకు ఎంత తెలిపిన ఇప్పటికీ అధికారులు గాని, ఎమ్మెల్యే గాని చొరవ తీసుకోకపోవడం సోచనీయమని విచారం వ్యక్తం చేశారు. 72 సంవత్సరాల వయసులో కూడా రాష్ట్ర భవిష్యత్తు కోసం పగలు రేయి అనక శ్రమిస్తున్న నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా చేసుకోవాలని ఈ సందర్భంగా ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర, రాష్ట్ర లీగల్ సెల్ ఉపాధ్యక్షులు పొట్లూరి శ్రీనివాసులు, రాష్ట్ర ఐటీడీపీ కార్యదర్శి కంచర్ల రఘు, యూనిట్ ఇంచార్జ్, పట్టణ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి వేటూరి శివ, వార్డు అధ్యక్షులు బెజవాడ రవీంద్ర, జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు మల్లి రమణయ్య, మంచాల ప్రసాద్, దార్ల శివకుమార్, పూడిపర్తి మురళి, జంపాని వంశీ గౌడ్, బెజవాడ మనోజ్, కరసాల భాస్కర్ నాయుడు, ఇంటూరి భాస్కర్ నాయుడు, ద్రోణాదుల వెంకట్రావు, పల్లపు మోహన్ తాళ్లూరు శ్రీనివాసులు, ఘట్టమనేని మనోహర్, గోగినేని సుబ్బారావు, పత్తిపాటి వెంగబాబు, గోగినేని శ్రీనివాసరావు, ముప్పలనేని సత్యనారాయణ, తాళ్లూరు కృష్ణ, నలమోతు శ్రీనివాసులు, గొట్టిపాటి రాము, మహిళ నేతలు పల్లపు జయశ్రీ, ఆది లక్ష్మమ్మ, కె కొండమ్మ, షేక్ నశ్రీన్, ఎం కోటేశ్వరి, పి శకుంతల తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత విద్యలో ప్రమాణాలకై యుజిసి పటిష్ట చర్యలు

విశాలాంధ్ర - కావలి : అఖిల భారతీయ రాష్ట్రీయ సైక్షిక్ మహాసంఘ్ ఆంధ్ర ప్రదేశ్ విభాగం తరపున రాష్ట్ర కన్వీనర్ ప్రొఫెసర్ వై. వి. రామి రెడ్డి న్యూ ఢిల్లీలో యు.జి.సి చైర్మన్ ప్రొఫెసర్ మామిడాల జగదీష్ కుమార్, ప్రొఫెసర్ రజనీష్ జైన్ లను కలిసి ఆంధ్ర ప్రదేశ్ లోని విశ్వ విద్యాలయాలు, డిగ్రీ కళాశాలలు ఇతర ఉన్నత విద్య సంస్థలలో అధ్యాపకుల భోదనా అభ్యాసన సమస్యలపై విజ్ఞాపన పత్రాన్ని సమర్పించారు. విశ్వ విద్యాలయాలలో 60 శాతం ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను భర్తీ చేసే విధంగా 2006 పిఆర్ సి నిభందనలకు అనుగుణంగా అధ్యాపకుల పదవీ విరమణ 62 నుంచి 65 కి పెంచే విధంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ నుంచి కెరీయర్ అడ్వాన్స్ స్కీమ్ ద్వారా అసోసియేట్ ప్రొఫెసర్ కు పదోన్నతికి 12 సంవత్సరముల అనుభవాన్ని 9 సంవత్సరములకు కుదించాలని, పరిశోధక విద్యార్థులను కూడా ప్రధాన మంత్రి పరిశోధక ఫెలోషిప్ లకు పరిగణలోకి తీసుకొని, రాధకృష్ణ ఫెలోషిప్ కు, వుమెన్ పి. డి.యఫ్ మొదలైన వాటిలో ప్రాదాన్యత కల్పించాలని వై.వి రామిరెడ్డి కోరారు. మేజర్ రిసెర్చ్ ప్రాజెక్ట్‌కు వయోపరిమితి లేకుండా సర్వీస్‌లో ఉన్న అధ్యాపకు లందరికీ వర్తించే విధంగా నిభందనలను సవరించాలని కోరారు. పదవీ విరమణ పొందిన అధ్యాప కులందరికి పెన్షన్, గ్రాట్యూట్, మ్యుటేషన్, జిపియఫ్‌లు వెంటనే విడుదల చేసేలా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరారు. రామిరెడ్డి విజ్ఞప్తి కి యూజిసి ఛైర్మన్ ప్రొఫెసర్ మామిడాల జగదీష్ కుమార్ మాట్లాడుతూ ఛైర్మన్ గా తాను భాధ్యతలు తీసుకున్న గత ఒక్క సంవత్సరములో దేశంలోని ఉన్నత విద్యలో నాణ్యతా ప్రమాణాలను మెరుగుపరిచేటందుకు, నూతన విద్య విధానాన్ని పటిష్టంగా అమలు చేసేదానికి అనేక సంస్కరణలు తీసుకొచ్చామని తెలియచేసారు. దేశ వ్యాప్తంగా విద్యా వేత్తల సలహాలు స్వీకరించి యుజిసి ని పటిష్టం చేస్తామని హామీ ఇవ్వడం పట్ల రామిరెడ్డి హర్షం వ్యక్తంచేశారు.

ఈ క్రాప్ నమోదు కార్యక్రమం

విశాలాంధ్ర-మనుబోలు: మనుబోలు మండలం మడమనూరు ,వీరంపల్లి, పిడూరు గ్రామాల్లో జిల్లా వ్యవసాయ అధికారి సుధాకర్ రాజు ఈ క్రాప్ నమోదును పరిశీలించారు సోమవారం ఆయన మండలంలో పలు గ్రామాల్లో పొలాలను పరిశీలించి రైతులు వేసిన పంటలు వరి రకాలు నీటిపారుదల విధానాలను ఇంకా పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి రైతు విఏఏ వద్ద ఈ పంటలో వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏడిఏ నర్సోజి రావు,మండల వ్యవసాయ అధికారి జహీర్ భాషా మడమనూరు వైకాపా నాయకులు ప్రదీప్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

12 మంది సీనియర్ అసిస్టెంట్లకు

డిప్యూటీ తాసిల్దార్లులుగా పదోన్నతి

విశాలాంధ్ర-బ్యూరోనెల్లూరు: జిల్లాలో 12 మంది సీనియర్ అసిస్టెంట్లకు డిప్యూటీ తహసీల్దార్లుగా పదోన్నతితాత్కాలిక ప్రాతిపదికన సీనియర్ అసిస్టెంట్లకు డిప్యూటీ తహసీల్దార్లుగా పదోన్నతులు కల్పించారు. నెల్లూరు టీజీపీ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ గిరి సూళ్లూరుపేట డిప్యూటీ తహసీల్దార్‌గా,సివిల్ సప్లైస్ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ శ్యామ్ దుత్తలూరు డిప్యూటీ తహసీల్దార్‌గా కందగదర్తి తహసీల్దార్ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ నరేశ్ డిప్యూటీ తహసీల్దార్‌గా నెల్లూరు టీజీపీ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ సాయి ప్రియాంక సూళ్లూరుపేట ఆర్డీఓ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్‌గా ఆత్మకూరు ఆర్డీఓ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ శైలజ వరికుంటపాడు డిప్యూటీ తహసీల్దార్ గా నెల్లూరు కలెక్టరేట్లో సీనియర్ అసిస్టెంట్ శృతి వరికుంటపాడు డిప్యూటీ తహసీల్దార్‌గా సైదాపురం తహసీల్దార్ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ ప్రసన్న రాణి దక్కిలి డిప్యూటీ తహసీల్దార్‌గా నెల్లూరు కలెక్టరేట్లో సీనియర్ అసిస్టెంట్ జహీర్ బాబు నాయుడుపేట డిప్యూటీ తహసీల్దార్‌గా చిల్లకూరు తహసీల్దార్ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ బాలశంకర్ చైతన్య సూళ్లూరుపేట డిప్యూటీ తహసీల్దార్ గా తిరుపతి కలెక్టరేట్లో సీనియర్ అసిస్టెంట్ శిరీష పెళ్లకూరు డిప్యూటీ తహసీల్దార్‌గా జలదంకి తహసీల్దార్ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ హసీనా బేగం వింజమూరు డిప్యూటీ తహసీల్దార్‌గా కావలి ఆర్డీఓ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ గీత డీవీసత్రం డిప్యూటీ తహసీల్దార్ గా నియామకం జరిగినట్లు ఈ మేరకు కలెక్టర్ చక్రధర్ బాబు ఉత్తర్వులు జారీ చేశారు.

వైసిపి నేత వాసుకు సన్మానం

విశాలాంధ్ర-నెల్లూరు: కోవూరు నియోజకవర్గం స్థాయిలో మాజీ మంత్రి, కోవూరు ఎమ్మెల్యేప్రసన్న కుమార్ రెడ్డి కృషితో మత్స్య కార, వైసిపి నేత ఆవుల వాసుకు యువజన విభాగం సభ్యులు గా నియమితులు అయిన నేపధ్యంలో శుక్రవారం వాసుకు తీర గ్రామాలైన, రామతీర్థం, రామచంద్రపురం, ఊటుకూరు, పంచాయతీ లో గల గ్రామాల్లో వైసిపి నాయకులు, కార్యకర్తలు వెల్లు వెత్తిన అభినందనలు తెలిపి సన్మానం కార్యక్రమం లు చేపట్టారు, స్థానిక ప్రజా ప్రతినిధులు నుండి మత్స్య కారపెద్దలు, యువత, మహిళలు ఆయనకు అభినందనలు తెలపడం పట్ల, పండగ వాతావరణం గా మారింది, ప్రజలు కు అండగా ఉంటూ, ఆయన దాత్రుత్వములో సేవా కార్యక్రమం లు చేస్తూ అంచెలు అంచెలుగా ప్రజలు చేరువు అయ్యి, నిస్వార్ధ నాయకుడు గా పేరు సంపాదించుకొన్న వాసుకు, అభిమానులు అధిక మయ్యారు, ఈ నేపథ్యంలో వైసిపి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని వాసు అన్నారు

గిరిజనులులకు ఆధార్‌కార్డులు

విశాలాంధ్ర-బ్యూరోనెల్లూరు: జిల్లాలోఆధార్ కార్డు లేని గిరిజనులు మొబైల్ ఆధార్ కేంద్రం సేవలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి డాక్టర్ మంద రాణి పేర్కొన్నారు.శుక్రవారం ఐటీడీఏపీవో నెల్లూరు రూరల్ మండలము, దొంతాలి డంపింగ్ యార్డ్ ప్రాంతాన్ని సందర్శించి అక్కడ పాత బట్టలతో గుడిసెలను ఏర్పాటుచేసుకొన్న 10 గిరిజన కుటుంబాల వారికి ఐ.టి.డి.ఏ ద్వారా ఏర్పాటుచేసిన మొబైల్ ఆధార్ కేంద్రం ద్వారా ఆధార్ కార్డు కొరకు నమోదుప్రక్రియను ప్రారంభించారు. ఆధార్ వివరాలునమోదు చేసుకున్న గిరిజన కుటుంబాలవారికి అక్కడికక్కడే నమోదు పత్రాలను ఐటిడిఏ పిఓ అందజేశారు.అంతేకాక నవజీవన్ స్వచ్ఛంద సంస్థ వారు ఒక మహిళా టీచరుచే స్వతహాగా స్థానిక గిరిజన పిల్లలకు విద్యను నేర్పుతున్న వైనమును కూడా పరిశీలించి, గిరిజన విద్యార్థులకు విద్యా సామాగ్రిని ప్రాజెక్టు అధికారి వారు అందించుట జరిగినది. ఆధార్ ప్రక్రియ పూర్తి అయిన పిదప దొంతాలి డంపింగ్ యార్డు వద్దనే ఒక నాన్ రెసిడెన్షియల్ స్టూడెంట్ ట్రైనింగ్ సెంటర్ను కూడా ఏర్పాటుచేయుటకు ప్రతిపాదనలను తయారుచేసి సమగ్ర శిక్షా వారికి పంపుతామని ప్రాజెక్టు అధికారి వారు ఈ సందర్భముగా తెలిపారు. ఈసందర్భనలో పియంఆర్సి ఎయంఓ వైశాంతకుమారి పాల్గొన్నారు.

ఫిబ్రవరి 8 లౌకిక భారత్ సభ

విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో: పిడిఎస్ నెల్లూరు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో లౌకిక భారత్ అనే సభను ఫిబ్రవరి 8 కృష్ణ చైతన్య డిగ్రీ కాలేజ్ పక్కన అనిత హాల్ నందు పిడిఎస్యు నెల్లూరు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అమరవీరుల స్ఫూర్తితో లౌకిక భారత్ ఏర్పాటు చేయడం జరుగుతుంది ఈ సందర్భంగా నెల్లూరు టౌన్ కమిటీ ఆధ్వర్యంలో లౌకిక భారత్ సభకు సంబంధించిన వాల్ పోస్టర్స్ రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా నెల్లూరు అధ్యక్షులు సునీల్ మాట్లాడుతూ దేశంలో స్వతంత్రం రాకముందు ఎన్నో మంది వీరులతో వారి త్యాగాలతో భారతదేశానికి స్వతంత్రం వచ్చిందని వారి ఆశయాలు అనుగుణంగా ప్రతి ఒక్కరు ఉండాలని అదేవిధంగా విద్యా వ్యవస్థలో జరుగుతున్న సమస్యలు వాటి మీద కూడా విద్యార్థుల ధైర్యం చేసి పోరాడాలని తెలియజేశారు. అనంతరం పోస్టర్లు రిలీజ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు నెల్లూరు రూరల్ అధ్యక్షుడు షారుక్ ఖాన్ మరియు విష్ణు సుమంత్ భాను రవి అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్ కార్యాచరణకు ఛలో కర్నూల్

ఉద్యోగ సంఘం నేతలు సుమన్, పెంచల్ రెడ్డి

విశాలాంధ్ర-నెల్లూరు కార్పొరేషన్ : ఉద్యోగుల సమస్యలు సాధనలో భాగంగా భవిష్యత్ కార్యాచరణ పై చలో కర్నూల్ కార్యక్రమం తలపెట్టినట్లు ఏపీ కాంటాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ కే సుమన్, అమరావతి జేఏసీ నెల్లూరు జిల్లా చైర్మన్ అల్లంపాటి పెంచల్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్లోని రెవెన్యూ అసోసియేషన్ భవనంలో ఏపీ కాంటాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ జేఏసీ నెల్లూరు జిల్లా శాఖ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సుమన్, పెంచల్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలపై నిత్యం ప్రభుత్వంతో పోరాటం చేసి సమస్యలు సాధించే ఏకైక సంఘం ఏపీ జేఏసీ అమరావతేనని వారు తెలిపారు. జిల్లాలో అన్ని శాఖల్లోని ఉద్యోగులు కర్నూలు మహాసభకు హాజరై బొప్పరాజు వెంకటేశ్వర్లు నాయకత్వాన్ని బలపరచాలన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక , పెన్షనర్లు,, కాంటాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలపై మహాసభలో తీర్మానం చేసి ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్ళనున్నట్లు వారు తెలిపారు. చలో కర్నూలు కార్యక్రమానికి ప్రతి ఒక్కరు మద్దతు పలికి ఏపీ జేఏసీ అమరావతికి మద్దతు తెలపాలని కోరారు. ఈ సమావేశంలో కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ జేఏసీ రాష్ట్ర కో చైర్మన్ అల్లం సురేష్ బాబు, ఎపిజేసి అమరావతి నెల్లూరు జిల్లా అసోసియేట్ అధ్యక్షులు మురళీకృష్ణ, మున్సిపల్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు జగదీష్, కాంటాక్ట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ జేఏసీ నెల్లూరు జిల్లా చైర్మన్ మహిధర్ బాబు, మెప్మా ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెంచలయ్య, మున్సిపల్ పబ్లిక్ హెల్త్ ఉద్యోగుల సంఘం నాయకులు రాంబాబు, హౌసింగ్ ఉద్యోగుల సంఘం నాయకులు కృష్ణ, సంక్షేమ శాఖల ఔట్సోర్సింగ్ ఉద్యోగ సంఘం నాయకులు విజయ్, పలువురు కాంటాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

అమ్మవారికి శేషవాహనం బహూకరణ

విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో: మల్లికార్జున స్వామి కామాక్షితాయి దేవస్థానం, జొన్నవాడక్షేత్రం, శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమునకు గానుదాతలు ఇచ్చిన నూతనశేషవాహనమునకు అర్చకులు, వేదపండితులుచే సంప్రోక్షణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు నెల్లూరు వాస్తవ్యులు మునగా హనుమంతరావు జ్ఞాప కార్థం ధర్మపత్ని మునగా. వరలక్ష్మీ కుమారులు అనిల్ కుమార్,అలేఖ్య, ప్రవీణ్ కుమార్,హర్షిత ఉభయకర్త లుగా వ్యవహరించారు . అనంతరం భక్తులకి ప్రసాద వితరణ నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్ర మంలో దేవస్థాన చైర్మన్ పుట్టా లక్ష్మీ సుబ్రహ్మణ్యం నాయుడుదంపతులు కార్యనిర్వహణాధికారి జోల్లు వెంకట సుబ్బయ్య పాలక మండలి సభ్యులు తిరువాయి పాటి నందకుమర్ ముంగర శివ కుమార్ గుమ్మా రఘు రామయ్య , గుంటూరు కామేశ్వరి , తిరుమూరు సుప్రజ , అములూరు విమల బట్టేపాటి విజయమ్మ , పద్మ ఎక్స్ అఫిషియో సభ్యులు శ్రీశైలంశశి శేఖర్ శర్మ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు

ఇంటివద్దకే వైద్యం కార్యక్రమంను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: రాష్ట్రప్రభుత్వం గ్రామాలలో ప్రతి ఇంటికి వైద్యసేవలు అనే లక్ష్యంతో ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని ఈ విధానంలో 104సేవలు సచివాలయ పరిధిలోని అన్ని గ్రామాలకు అందుతా యని ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వలేటివారి పాలెం ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం డాక్టర్ ఈద మణిదీపిక అన్నారు. శుక్రవారం మండలంలోని అయ్యవారిపల్లి సచివాలయంలో ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ మణిదీపిక మాట్లాడుతూ 104సేవలలోదీర్ఘకాలిక జబ్బులకు చికిత్స అందించడమే కాకుండా నెలకు సరిపడా మందులు అందజేయడం జరుగుతుందని అన్నారు. 104సేవలో ఒక డాక్టర్, ఎంఎల్.హెచ్.పీ. లు,ఏఎన్ ఎం లు, హెల్త్ అసిస్టెంట్ లు సేవలు అందజేస్తారని తెలిపారు. కామెర్లు, రక్తపోటు, మధుమేహం,నేత్ర, ముక్కు, చెవి, గొంతు, తదితర వ్యాధులకు వైద్యం అందజేస్తారనిఅన్నారు. డాక్టర్ మణిదీపిక ఆధ్వర్యంలో రోగులను పరీక్షించి మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మణిదీపిక ,సూపర్వైజర్ విజయనిర్మల, హెల్త్ అసిస్టెంట్ కృష్ణాంజనేయ, ఎంఎల్ హెచ్ పీ నాగబాల, ఆచాకార్యకర్త ఆదిలక్ష్మి, సిబ్బంది వివిధ రాకాల వ్యాధులతో బాధపడుపడుతున్న ప్రజలు పాల్గొన్నారు.

25న కమ్యూనిటీ భవన నిర్మాణానికి భూమి పూజ

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ:ఏపీ అగ్నికుల క్షత్రియ స్వర్ణకార సంక్షేమ సంఘం కమ్యూనిటీ భవన నిర్మాణ భూమి పూజ కార్యక్రమాన్ని ఈనెల 5వ తేదీన నిర్వహించనున్నట్లు ఆ సంఘ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చిత్తూరు రామకృష్ణ, వేలూరు ప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కొండ్లపూడి గ్రామ సమీపంలోని హౌస్ ఫర్ ఆల్ టిడ్కో, జగనన్న కాలనీ ఇళ్ల సమీప ప్రాంతంలో భూమి పూజ కార్యక్రమం నిర్వహించనున్నామని తెలిపారు. ఆదివారం ఉదయం ఎనిమిది గంటలకు పూజా కార్యక్రమం ప్రారంభిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి తమ సంఘ సభ్యులు, కుటుంబ సభ్యులు, స్వర్ణకారులందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ముస్లిం సోదరులకు పవన్ కళ్యాణ్ అంటే అభిమానం

విశాలాంధ్ర -నెల్లూరు: జనసేన పార్టీ లో ముస్లిం సోదరులకు ప్రత్యేక గుర్తింపు ఉందివారి అభిమానాన్ని పార్టీ కి మద్దతు .అంటూ స్థానిక 48వ డివిజన్ కార్యకర్తలు షాజహాన్,ప్రతాప్ ఆధ్వర్యంలో జనసేన కార్యకర్తల ఆత్మీయ పలకరింపు ఏడవ రోజులో భాగంగా వారి కుటుంబ సభ్యుల మద్దతు తీసుకొని స్థానిక ఇరుగు పొరుగు వారికి జనసేన డోర్ టు డోర్ ప్రచారం చేయడం జరిగింది. పలువురు ముస్లిం కుటుంబాలు ఈసారి జనసేనకు మద్దతు ఇస్తామంటూ సంతోషంగా పలకరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ముస్లిం పేద కుటుంబాలకు ఇస్తున్న షాదీ తోఫా,పేద విద్యార్థులకు ఇవ్వవలసిన స్కాలర్షిప్లు జాప్యం చేసి వారిని లెక్క పెట్టడం లేదన్నారు. రాష్ట్ర అభివృద్ధి జరిగి అన్ని వర్గాల వారు సమాన ఆర్థిక అభివృద్ధి సాధించాలంటే ఈసారి పవన్ కళ్యాణ్కి అవకాశం ఇచ్చి జనసేన ను గెలిపించాల్సిందిగా కోరారు. ప్రతాప్, కంతర్ణబాయ్, అమీన్, మౌనేష్, హేమచంద్ర,అలేఖ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రిగ్స్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - కావలి : పట్టణంలోని జడ్పీ మైదానంలో 98వ గ్రిగ్స్ మెమోరియల్ టోర్నమెంట్ శుక్రవారం ప్రారంభం అయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి విచ్చేశారు. అనంతరం ఎమ్మెల్యే జండా వందనం చేశారు. కాగడా వెలిగించి పోటీలను ప్రారంభించారు. 800 మీటర్ల రన్నింగ్ రేస్ కు జండా ఊపి ఆయన ప్రారంభించారు. క్రీడల్లో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జడ్పీ గ్రౌండ్లో 98వ గ్రిగ్ మెమోరియల్ టోర్నమెంట్ కావలి బోగోలు, దగదర్తి, అల్లూరు, విద్యార్థులకు నిర్వహించడం ఎంతో సంతోషదాయకంగా ఉందన్నారు. విద్యతో పాటు క్రీడల్లో విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొని కావలి నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షుడు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి, వైయస్సార్సీపి రాష్ట్ర ట్రేడ్ యూనియన్ సెక్రటరీ కుందుర్తి శ్రీనివాసులు, మాజీ కౌన్సిలర్ షహుల్, కామరాజు, తిరువీధి ప్రసాద్, పీటీలు, తదితరులు పాల్గొన్నారు.

తైవాన్ ఆర్థిక వ్యవహారాల మంత్రి

భారత్‌లో పర్యటించిన విషయం వాస్తవమేనా: వేమిరెడ్డి

విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో: పార్లమెంట్ లో రాజ్య సభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఇటీవల తైవాన్ ఆర్థిక వ్యవహారాల మంత్రి భారత్‌లో పర్యటించిన విషయం వాస్తవమేనా టీ అలా అయితే, పర్యటన వివరాలు మరియు భారతదేశం మరియు తైవాన్ మధ్యలో భాగంగా, భారతదేశంలో సెమీకండక్టర్ తయారీ యూనిట్లు స్థాపించడానికి తైవాన్ సహాయం చేస్తుందనే విషయం కూడా వాస్తవమేనాఅన్నారు. సమాచార భద్రత, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మొదలగు రంగాలలో తైవాన్ నుండి మంత్రిత్వ శాఖ సహాయం తీసుకుంటుందనే విషయం కూడా వాస్తవమేనా, అలా అయితే వాటి వివరాలు, తైవాన్‌తో యొక్క స్థితి మరియు కు సంబంధించిన పూర్తి వివరాలు తెలుపమని ప్రశ్నించారు.అందుకుగాను స్పందించిన కేంద్ర మంత్రి అనుప్రియా పటేల్ తైవాన్ ఆర్థిక వ్యవహారాల మంత్రి భారత్‌లో పర్యటించలేదు భారతదేశంలో సెమీకండక్టర్ తయారీ యూనిట్లు స్థాపించడానికి తైవాన్ ఎటువంటి సహాయం చేయడంలేదు.సేవలను అందుబాటులోకి తీసుకురావడానికి సంబంధించిన అంశాలలో భారతదేశం తైవాన్ యొక్క సహాయాన్ని కోరలేదు. అయితే, భారతదేశంలో ఎలక్ట్రానిక్స్ తయారీ సెమీకండక్టర్ పర్యావరణ వ్యవస్థను పెంచడానికి ప్రారంభించిన వివిధ కార్యక్రమాలలో తైవాన్ కంపెనీలు పాల్గొంటున్నాయి.భారత ప్రభుత్వం తైవాన్‌తో వాణిజ్యం, పెట్టుబడి, పర్యాటకం, సంస్కృతి, విద్య మరియు ఇతర, వ్యక్తుల-ప్రజల మార్పిడి రంగాలలో పరస్పర చర్యలను సులభతరం చేస్తుంది మరియు ప్రోత్సహిస్తుంది అని తెలిపారు.

నా స్వరం ఆగాలంటే నన్ను ఎన్‌కౌంటర్ చేయండి :కోటంరెడ్డి

విశాలాంధ్రబ్యూరో-నెల్లూరు:నన్ను అరెస్టు చేసే దానికి తహతలహదుతున్న అధికార పార్టీ నాయకులకు నేను అరెస్టు అయ్యేందుకు సిద్ధంగా ఉన్నాను రండి అరెస్టు చేయండి అని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారుకోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి రూరల్ ఎమ్మెల్యేకార్యాలయంశుక్రవారంమీడియాసమావేశం నిర్వహించారుఈ సందర్భంగా కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణా రెడ్డి అమెరికా ప్రెసిడెంట్ కు కూడా సలహాలు ఇవ్వగలడు అని,తీవ్ర విమర్శలు చేశారు ప్రభుత్వం ఇసుక మద్యం రూపంలో వేల కోట్ల రూపాయలు దోచుకుంటుందని దానిమీద సజ్జల రామకృష్ణారెడ్డి వివరణ ఇవ్వాలని,నేను మాట మీద నిలబడే వ్యక్తినని నాధిక్కార స్వరం వినిపిస్తూనే ఉంటాను అని నాగొంతు ఆపలంటే ఒక్కటే మార్గం అని నన్ను నన్ను ఎన్మౌంటర్ చేయడమే అని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.ఎన్నికలు మార్చి గానీ ఏప్రిల్ లో గాని ఎప్పుడైనా రావచ్చు ఇంకా చాలా నెలలు అధికారం ఉన్నా మనస్తాపం చెంది ఫోన్ ట్యాపింగ్ జరిగిందని ఆధారాలు చూపించి బయటకు వచ్చాఎంతో నమ్మిన నా అధినాయకుడు నా పార్టీ నన్ను అనుమానించిన తర్వాత ఇంక ఆ పార్టీ లో వుండలేకే బయటకు వచ్చాఅధికారం వుండి కూడా అధికారానికి దూరంగా జరుగుతున్నా అంటే ఎన్ని సమస్యలు వస్తాయో నాకు తెలుసు.నేను ఫోన్ ట్యాపింగ్ చేశాను అని ఆరోపణ చేసిన వెంటనే ఈ ప్రభుత్వం విచారణకు ఆదేశించి వుంటే సంతోషించి వుండే వాడిని, కానీ ఎటువంటి విచారణ చేయకుండా తన మీద మంత్రులు,జిల్లా కో ఆర్డినేటర్లు అనేక మాటలు అన్నారు.తన తమ్ముడు నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ కు నాకు మధ్య మంచి సంబంధాలు ఉన్నాయి,కానీ ఆయన నామీద నిన్న అనేక విమర్శలు చేశాడు.అనిల్ యాదవ్ నిన్న మాట్లాడుతూ పార్టీ కి ద్రోహం చేసావు,ఆ పాపం నీ బిడ్డలుకు శాపంగా తగిలి సర్వనాశనం ఐపోతావు అని అన్నావు, ఆ మాటలకు వివరణ ఇస్తున్నానేను తప్పు చేసి వుంటే దేవుడి ని నేనో కోరుతున్నా నేను సర్వనాశనం ఐపోతా అంతే కానీ ఇతరులు నాశనం ఐపోవలి అని కోరుకోను.నమ్మక ద్రోహం గురించి అనిల్ యాదవ్ మాట్లాడుతున్నాడు అనిల్ నీకు కార్పొరేటర్ పదవి అవకాశం ఇచ్చింది ఆనం వివేకానందరెడ్డి కాదా,అలాంటి ఆనం వారి ఇంటి మీదకు పోతా అన్నది నువ్వు కాదా అన్నారు. నువ్వు వోడిపోతే నిన్ను బుజాలు మీద మోసింది ఈ శ్రీధర్ అన్న కాదా అవన్నీ మరిచిపోయావా? సాక్షిలో ఒక కథనం వచ్చింది డిసెంబర్ 25 న బ్లూ బెంజ్ కారులో చంద్ర బాబును కలిసినట్టు వార్త రాశారు. నేను నెల్లూరు లో సేవా కార్యక్రమాలు చేస్తుంటే చంద్రబాబును ఎలా కలుస్తాను. ఒక వేళ మీరు అది నిజం అనుకుంటే నన్ను పార్టీ నుండి సస్పెండ్ చేయవచ్చు కదా అని సజ్జాలపై కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఫైర్ అయ్యారు. నిన్న ఒక ఆడియో సోషల్ మీడియా లో నేను నెలకు 2 లక్షలు మామూళ్లు తీసుకుంటున్నట్టు వచ్చింది,ఈ ఆడియోకి సజ్జల రామకృష్ణా రెడ్డి లాంటి వారే రూప కల్పన చేసి వుంటారు అనుకుంటున్న.సజ్జల్ రామకృష్ణ రెడ్డి ఇసుక పేరుతో,మద్యం పేరుతో వందల వేల కోట్ల రూపాయల దోపిడీ జరుగుతుంది మీకు వీలుంటే ఇసుకాసురులు,మద్యం మాఫియా వారిమీద ఆడియో లు రిలీజ్ చేయండి, కాంట్రాక్టర్ లు కు బిల్లులు ఇచ్చే విషయం పై ఆలోచించండన్నారు.

ట్యాపరింగ్ కాదని రికార్డింగ్ అన్నారు: కాకాని

విశాలాంధ్రబ్యూరో-నెల్లూరు:నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి చేసిన ఫోన్ టాపింగ్ అంశంపై రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి మీడియా సమావేశంలో పలు విషయాలను వెల్లడించారు. అది ట్యాపింగ్ కాదని రికార్డింగ్ అని పేర్కొన్నారురాష్ట్ర ప్రభుత్వంపై ఫోన్ టాపింగ్ ఆరోపణలు చేస్తున్న కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆరోపణలకు సంబంధించి రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి నెల్లూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వాటిని తిప్పి కొట్టారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ప్రతిపక్ష నేత చంద్రబాబు ట్రాప్ లో పడి అవాస్తవ ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. అది ఫోన్ టాపింగ్ కాదని రికార్డింగ్ అని కాకాని స్పష్టం చేశారు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి వైసీపీ నుంచి టీడీపీలోకి వెళ్లడానికి కారణం వెతికి వెళ్తున్నాడు.టిడిపి వారికి ఒక అస్త్రం ఇచ్చేందుకే నువ్వు మాట్లాడావ్...ఆవేదన కాదు.. ఆలోచన అవసరం శ్రీధర్ రెడ్డి తీసుకున్న నిర్ణయం రాజకీయంగా ఆత్మహత్య లాంటిదిట్యాపింగ్ అనేది అబద్ధమని, అది ఆడియోరికార్డ్ అని ఆయన అంతరాత్మకు తెలుసు.జరిగింది చంద్రబాబు మ్యాన్ ట్యాపింగ్ అన్నారు. ఫోన్ ట్యాపింగ్ నిజమైతే కోర్టుకు పోవచ్చు. కేంద్రం దృష్టికి తీసుకు పోవచ్చు. కాలయాపన ఎందుకని ప్రశ్నించారుఎన్ కౌంటర్ చేయాల్సిన అవసరం మాకు లేదుశ్రీధర్ భుజంపై గన్ పెట్టి కాల్చాలని చంద్రబాబు ప్రయత్నం చేస్తున్నారుట్యాపింగ్ జరగలేదు..ఇప్పటికైనా శ్రీధర్ రెడ్డి ఆలోచించాలి రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పార్టీ మారడం వల్ల వైసీపీ అభిమానులు జగన్ అభిమానులు ఆవేదన వ్యక్తం చేస్తూ ఒక్కొక్కరుగా బయటకు వస్తున్నారన్నారు. 30 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్న కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డికి గౌరవం, గుర్తింపు రాజశేఖర్ రెడ్డి కుటుంబం, జగన్ మోహన్ రెడ్డి సీటు ఇవ్వడం వల్ల వచ్చిందని ఆ విషయం మర్చిపోవద్దన్నారురెండుసార్లు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచారంటే అది జగన్ మోహన్ రెడ్డి పెట్టిన బిక్ష కారణంగానేఒకప్పుడు జగన్ మోహన్ రెడ్డి కి విధేయుడివి అన్నావు.. ఈ రోజు వేరేవాళ్లకి వీర విధేయుడివయ్యావానా కోడి కూస్తేనే తెల్లవారుతుంది అనుకుంటే ఎలా అని ఇసుక గురించి, మద్యం, బార్లు గురించి నెల్లూరు గ్రామీణంలో లో ఏమీ జరిగిందో విచారణ చేద్దాంలోకేష్ పాదయాత్ర విఫలం కావడంతో ప్రభుత్వం మీద బురద చల్లేందుకు శ్రీధర్ లాంటి వాళ్ళను ఉపయోగించు కుంటున్నారు.ఎమ్మెల్యేల పనితీరు పార్టీ బలోపేతానికి సంబంధించి ప్రభుత్వ సలహాదారుగా సజ్జల రామకృష్ణారెడ్డి అనేక సలహాలు ఇస్తుంటారని సజ్జల రామకృష్ణారెడ్డిని, సమావేశం ఏర్పాటు చేసి ఆడియో టెపులు చూపించి కావాలని విమర్శించావు చంద్రబాబు ఉచ్చులో శ్రీధర్ రెడ్డి పడ్డాడని 2024 ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలో అన్ని నియోజక వర్గాల్లో విజయంసాధిస్తామన్నారురాష్ట్ర రాజకీయాల్లో కేతుగాడు లాంటి వాడు పవన్ కల్యాణ్ అని ధ్వజమెత్తారు. తోలుబొమ్మలాటలో కామెడీ పాత్రోషించేవాడిగా మిగిలిపోక తప్పదన్నారు

పోటీలలో విజేతలకు బహుమతులు అందజేత

విశాలాంధ్ర - కావలి : విశ్రాంత జూనియర్ లెక్చరర్ ఎంవిఎన్ ప్రసాదరావు సతీమణి విశ్రాంత ప్రధానోపాధ్యాయిని, దివంగత బివి రత్నమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇటీవల 8వ తరగతి విద్యార్థులకు నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ మోడల్ టెస్ట్ పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షలో విజేతలైన వారికి శుక్రవారం పట్టణంలోని విశ్వశాంతి పాఠశాలలో అతిథులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ కారుమంచి సుబ్బారావు, విశ్వశాంతి పాఠశాల కరెస్పాండెంట్ రమణయ్య, స్వచంద సంస్థల గౌరవ అధ్యక్షులు షేక్ ఖాదర్ బాష విచ్చేశారు. మొదటి ర్యాంక్ ఆంధ్ర కేసరి పాఠశాల విద్యార్థిని బి.వర్షిణి, రెండవ ర్యాంక్ జలదంకి జడ్పి పాఠశాల విద్యార్థి డి.వైష్ణవి, మూడవ ర్యాంక్ 8వ వార్డు మునిసిపల్ పాఠశాల విద్యార్థి జి.శాంతి వర్ధన్, నాల్గవ ర్యాంక్ సోమవరప్పాడు జడ్పి పాఠశాల విద్యార్థి జే.వివేక్ లకు లభించాయి. రాంక్స్ సాధించిన వారికి ప్రోత్సాహక బహుమతులు, గిఫ్ట్ మెమెంటో, మెరిట్ సర్టిఫికెట్ లు అందజేశారు. 17 మందికి ప్రోత్సాహంగా మెరిట్ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ బీవీ రత్నమ్మ ఫౌండేషన్ ద్వారా ప్రసాదరావు చేస్తున్నటు వంటి మంచి సేవా కార్యక్రమాల వలన విద్యార్థులలో సృజనాత్మక శక్తి, నైపుణ్యత పెరుగుతుందని తెలిపారు. విద్యార్థులు కష్టపడి, ఇష్టపడి చదివి అన్ని రంగాల్లో రాణించాలని, తల్లి దండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతులు తేవాలని అన్నారు. ఎక్కడ విద్య విరాజిల్లుతుందో అక్కడ అభివృద్ధి తాండవిస్తుందని, విద్యతో వివేకం వస్తుందని, వివేకం సౌభాగ్యం తెస్తుందని, నేటి బాలలే రేపటి భావిభారత పౌరులని విద్యార్థులకు హితబోధ చేశారు. ఈ కార్యక్రమంలో హ్యాపీ సేవా సంస్థ అధ్యక్షులు సయ్యద్ ఘని బాష, సలహాదారులు, ప్రభాకర్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మార్కెట్లోకి కొత్తరకం రొయ్యల మేత విడుదల



విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో: బిఎంఆర్ సంస్థల నుండి కొత్తరకం రొయ్యల మేత ను మార్కెట్లోకి విడుదల చేసిన బీద మస్తాన్ రావుప్రస్తుత ఆక్వారంగం సంక్షోభంలో ఉన్న సమయంలో రైతులు తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి సాధించాలనే ఉద్దేశంతో బి.యం.ఆర్ సంస్థ ప్రపంచ ప్రఖ్యాత అంతర్జాతీయ ఆక్వారంగ సంస్థ హింటర్ గ్రూప్ సాంకేతిక సహకారంతో నూతన వనామీ ఫీడ్ఎంఆర్ భరోసాను రూపొందించారు.నెల్లూరు మినర్వా గ్రాండ్ హోటల్లో బిఎమ్ఆర్ భరోసా వనామి నూతన ఫీడ్ను బిఎంఆర్ సంస్థల చైర్మన్ రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు మార్కెట్లోకి విడుదల చేశారు.బిఎంఆర్ భరోసా వనామి రొయ్యల మేత రూ.67 కే రైతు భరోసా కేంద్రాలలో ఆక్వా రైతులకు అందుబాటులో ఉంటుందని బీద మస్తాన్ రావు తెలియజేశారు.ఈ సమావేశములో నెల్లూరు తిరుపతి జిల్లాలలోని ఆక్వా రైతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లిబుడి హార్ట్, హింటర్ గ్రూప్ ప్రతినిధి, దువ్వూరు రాధాకృష్ణ రెడ్డి గారు ఆంధ్రప్రదేశ్ ఆక్వా రైతుల సంక్షేమ సంఘ అధ్యక్షులు, శ్రీ హనుమంతరావు నాయుడు ప్రముఖ ఆక్వా రైతు, శ్రీనాథ రెడ్డి ప్రముఖ ఆక్వారైతు, మధుసూధన రెడ్డి ప్రముఖ ఆక్వారైతు, కడివేటి వెంకటరెడ్డి ప్రముఖ ఆక్వా రైతు, డాక్టర్ రవి కుమార్ ప్రముఖ ఆక్వా కన్సల్టెంట్ బిఎంఆర్ సంస్థ డైరెక్టర్లు అధికారులు పాల్గొన్నారు.

పోలీస్ భద్రత మధ్య కో-ఆప్షన్ సభ్యుని ఎన్నిక

విశాలాంధ్ర-నెల్లూరు: జలదంకి మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యుని ఎన్నిక శుక్రవారం అత్యంత పటిష్ట పోలీస్ బందోబస్తు మధ్య జరిగింది. ఒక్క బీజేపీ ఎంపీటీసీ తప్ప అందరూ వైసీపీ ఎంపీటీసీలే.13ఎంపీటీసీ లకు 12 మంది వైసిపీ వారే. గతంలో కో ఆప్షన్ సభ్యునిగా ఉన్న శ్రీనివాసులు రాజీనామా చేయడం వల్ల కో ఆప్షన్ సభ్యుని ఎన్నిక అనివార్యమైంది. ఎన్నికల కమిషన్ ఆదేశాలతో ఎన్నికల రిటర్నింగ్ అధికారి రమాదేవి ఎన్నికల షెడ్యూల్ విడుదల చేశారు. అయితే జల దంకి మండల పరిషత్ లో మెజారిటీ సభ్యులు వైసిపి ఎంపీటీసీలే అయినా జలదంకి వైసిపి మాజీ మండల కన్వీనర్ కి ప్రస్తుత కన్వీనర్ కు మధ్య లో లోపల విభేదాలు ఉన్నాయి. ద గుమాటి మాల్యాద్రిరెడ్డి వైసీపీ మండల కన్వీనర్ గా వున్న సమయంలో ఎంపీటీసీ ఎన్నికలు జరిగాయి.10 ఎంపీటీసీ లు కావ్యా కృషారెడ్డి కనుసన్నల్లో ఏకగ్రీవ మయ్యాయి.చామదల, జలదంకి,జమ్మలపాలేం ఎంపీటీసీ స్థానాలకి ఎన్నికలు జరిగాయి. జలదంకి బిట్ వన్ ఎంపీటీసీ గా బిజెపి అభ్యర్థి కుట్టుబోయిన మాధవరావు ఎన్నికయ్యారు.మిగిలిన రెండు స్థానాలలో వైసిపి సభ్యులు గెలుపొందారు. జలదంకి మండల పీఠం వైసిపి ఖాతాలో చేరింది. ఆ తరువాత అనూహ్య పరిణామాలతో జలదంకి మండల వైసిపి కన్వీనర్ గా చేవూరి జనార్ధన్ రెడ్డి పదవి బాధ్యతలు చేపట్టారు. ఇక్కడి నుంచి జలదంకి మండలంలో అంతా వైసిపి అయినా కూడా లోలోపల విభేదాలు కొనసాగుతున్నాయి. మాల్యాద్రి రెడ్డి వైపు ఏడుగురు ఎంపీటీసీలు ఉన్నారు. ఈ క్రమంలో కో ఆప్షన్ సభ్యుని ఎన్నిక ప్రకటన జలదంకి వైసీపీలో వాతావరణం వేడెక్కేలా చేసింది. రెండు మూడు రోజులు గా కో ఆప్షన్ సభ్యుని కిడ్నాప్ జరుగుతుందంటూ లోలోపల ప్రచారం సాగింది.ఈ క్రమంలోనే శుక్రవారం ఇద్దరు సిఐలు ఎక్కువ సంఖ్యలో పోలీసు సిబ్బంది ఎన్నిక ప్రాంగణంలోకి చేరుకున్నారు. మాల్యాద్రిరెడ్డి ఆధ్వర్యంలో జలదంకి గ్రామానికి చెందిన షేక్ ఫయాజ్ ఒక్కరే నామినేషన్ దాఖలు చేశారు. ఏకగ్రవం అయినట్లు ఎన్నికల అధికారి రమాదేవి తెలిపారు.ఫయాజ్ కి ధృవీకరణ పత్రం అందజేసి,ప్రమాణస్వీకారం చేయించారు.ఈ ఎన్నికకు ఎంపీపీ వెంకటరమణయ్య, మరో ఆరుగురు ఎంపీటీసీ సభ్యులు హాజరు అయ్యారు.ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఎన్నిక సజావుగా సాగడంతో పోలీస్ అధికారులు ఊపిరి పీల్చున్నారు.ఈ కార్యక్రమం లో ఎంపిడిఓ శ్రీధర్, సీఐ లు సాంబశివరావు,గిరిబాబు పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన కో ఆప్షన్ సభ్యుని కి పలువురు అభినందనలు తెలిపారు.

డిబియస్ కళాశాల లో ఉద్యోగ ఎంపికలు



విశాలాంధ్ర - కావలి : నూరు శాతం ఉద్యోగ కల్పనే లక్ష్యంగా తమ కళాశాల పనిచేస్తున్నదని పట్టణంలోని డిబిఎస్ కళాశాల సెక్రటరీ డాక్టర్ దామిశెట్టి బాల సురేష్ బాబు పేర్కొన్నారు. కళాశాలలో గత ఏడాది అనేక బహుళ జాతీయ కంపెనీల్లో సాఫ్ట్ వేర్ ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందని, ఇదే రీతిలో ఈ సంవత్సరం కూడా పేరున్నిక గన్న బహుళ జాతీయ కంపెనీ హెచ్ సిఎల్ లో ఉద్యోగ అవకాశాలను కల్పించాలనే మహోన్నత ఆశయంతో ఫిబ్రవరి 5వ తేదీన ఆఫ్ క్యాంపస్ సెలక్షన్స్ నిర్వహిస్తున్నామని తెలిపారు. కళాశాల కరెస్పాండెంట్ దామిశెట్టి సుధీర్ నాయుడు మాట్లాడుతూ 6వ తేదీ కూడా డి.బి.ఎస్ కళాశాల నాల్గవ సంవత్సరం చదువుతున్న అన్ని విభాగాల విద్యార్థులకు ఆన్ క్యాంపస్ సెలక్షన్స్ హెచ్ సిఎల్ కంపెనీలో ఉద్యోగ ఎంపిక నిర్వహిస్తామని తెలిపారు. విద్యార్థులకు ఇప్పటికే కళాశాలలో శిక్షణ తరగతులు నిర్వహించామని, ఉద్యోగ ఎంపికకు కావలసిన అన్ని నైపుణ్యాలలో శిక్షణ ఇవ్వడం జరిగిందని అన్నారు. విద్యార్థులందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉద్యోగాలకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు. అనంతరం ప్రిన్సిపాల్ టివి రావు మాట్లాడుతూ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉద్యోగాలకు ఎంపికై కళాశాలకు, మీ తల్లి తండ్రులకు మంచి పేరు తేగలరని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పరిపాలన అధికారి రమేష్ బాబు, వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.

గిరిజన బాలబాలికలకు విద్యపై అవగాహ

విశాలాంధ్ర-లింగసముద్రం :మండలం లోని మొగిలిచర్ల పంచాయతీ నరసింహపురం గ్రామంలోని బడి బయట పిల్లలుగా గుర్తించిన గిరిజన బాల బాలికలకు లోక్ సత్తా ఉద్యమ సంస్థ రాష్ట్ర కమిటీ సభ్యులు మాలకొండారెడ్డి బాల బాలికలకు వారి తల్లిదండ్రులకు విద్యపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడిబయట తిరుగుతున్న నందర్భంలో పిల్లల భవిష్యత్తుకు పునాది విద్యాని ఆ విద్యను వారికి అందించటానికి వారందరిని బడిలో చేర్చాలని, చదువు యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ వాళ్ల తల్లిదండ్రులకు, పిల్లలకు అవగాహన కల్పించారు. నిరుపేద గిరిజనులు ఇప్పటికీ సంచార వృత్తులు చేసుకుని జీవిస్తూ తమ పిల్లలను బడిబయట ఉంచుతూ వారికి విద్యను దూరం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా వారు పిల్లలను బడికి పంపించి వారికి ఉజ్వల భవిష్యత్తు అందించే విధంగా చేయాలని, ప్రతి ఒక్కరు పాఠశాల విద్యకు చేరువు అయ్యేవిధంగా చూడాలని కోరారు. సంబంధిత విద్యాశాఖ అధికారులు వారి గిరిజన కుటుంబాలను సందర్శించి వారికి విద్యపై ఆసక్తి కలిగించే విధంగా చేసి వారిని బడిలో చేర్చుకునే విధంగా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన బాలబాలికలు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బద్ధిపూడి వెల్ఫేర్ అసిస్టెంట్ పై వేటు

విశాలాంధ్ర - ఉలవపాడు : ఉలవపాడు మండల పరిధిలోని బద్దిపూడి సచివాలయం నందు వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ గా పని చేయుచున్న కే చంద్రశేఖర్ పై విధుల నుండి తొలిగిస్తూ నెల్లూరు జిల్లా కలెక్టర్ నుండి ఉత్తర్వులు వెలువడినటుఎంపీడీఓ ఒక ప్రకటనలో తెలిపారు .ఆమె తెలిపిన వివరాల ప్రకారం గతంలో జలదంకి మండలం, చామదల సచివాలయం నందు విధులు నిర్వహిస్తున్న సమయంలో పెన్షన్ల పంపిణీలో అవకతవకలకు పాల్పడినందుకు గాను జిల్లాకలెక్టర్ ఉద్యోగం నుంచి తొలగించడంతో పాటు మరే ఇతర ప్రభుత్వ ఉద్యోగానికి అర్హత లేదని ఉత్తర్వులు ఇచ్చినట్లు ఆమె తెలిపారు. ఈ సంఘటన ప్రజలలో చర్చనీయాంశంగా మారింది. ఈ విషయమై పలువురు చర్చించుకుంటు మండలంలోని కొందరు సచివాలయ ఉద్యోగులు విధులు నిర్వహించడం లో చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ముఖ్యంగా రెవిన్యూ శాఖకు చెందిన కొందరు వి ఆర్ ఓ లు మరియు సచివాలయ సర్వేయర్‌లపై పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయని వారి పై కూడా విచారించి చర్యలు చేపడితే మిగతా వారు అన్నా బాధ్యతగా పనిచేస్తారు అని పలువురు చర్చించు కుంటున్నారు

అంగన్వాడి కేంద్రం పరిశీలించిన సూపర్వైజర్

విశాలాంధ్ర - మనుబోలు:మనుబోలు మండల పరిధిలోని కొండూరు ఎస్టి కాలనీ ముద్దుమూడి చెరుకుమూడి అంగన్వాడీ సెంటర్లను మడమ నూరు సెక్టార్ సూపర్వైజర్ సిహెచ్ ఆదినారాయణమ్మ శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మెనూ రిజిస్టర్, పిల్లలు ఎంతమంది అంగన్వాడీ కేంద్రానికి విచ్చేస్తున్నారు తదితర విషయాలను ఆరా తీశారు. అనంతరం అంగన్వాడి ఆయాలు కు పలు సూచనలు సలహాలు చేశారు. అంతేకాకుండా ప్రతిరోజు పిల్లలకు, గర్భవతులకు ,పోష్టికాహారం అందజేస్తున్నారా, లేదా అడిగి తెలుసుకున్నారు. అనంతరం రికార్డును పరిశీలించి సంతృత్వం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు మాధవి,సురేఖ, రమణమ్మ, ఆయాలు రత్నమ్మ పాల్గొన్నారు.

30బస్తాలరేషన్ బియ్యాన్ని పట్టివేత

విశాలాంధ్ర-నెల్లూరు: మండల పరిధిలోని చంద్రశేఖరపురం జాతీయరహదారిపై గురువారం అర్ధరాత్రి 30 బస్తాల రేషన్ బియ్యాన్ని ఆటోలో తరలిస్తుండగా సివిల్ సప్లై డిప్యూటీతహసీల్దార్ జి యస్ కృష్ణ ప్రసాద్ పట్టుకున్నారు. చంద్రశేఖరపురం పౌరసరఫరాల శాఖ సప్లై గోడౌన్ నుంచి రేషన్ బియ్యంను సింగం శెట్టి హరీష్, పి మధుసూదనరావు తమ ఆటోలో 30 బస్తాల రేషన్ బియ్యంను ఆత్మకూరుకు తరలిస్తున్నారు. పక్కాసమాచారం మేరకు కృష్ణ ప్రసాద్ ఆటోను, బియ్యంను స్వాధీనం చేసుకుని 6ఏ కింద కేసునమోదు చేసారు. ఆదేవిదంగా నిందితులపై స్థానిక పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదుచేసారు. ఆటోను సీజ్ చేసి పోలీస్టేషన్లలోఅప్పగించారు. పట్టుకున్న బియ్యాన్ని స్థానిక యంఎల్‌యస్ పాయింటులో అప్పగించారు. కేసు దర్యాప్తులో వుంది.

ఉత్తమ ఉపాధ్యాయునికి సన్మానం

విశాలాంధ్ర-కొండాపురం: మండలం లోని జిల్లా విశిష్ట సేవా అవార్డు అవార్డు గ్రహీత రవి కుమార్‌కు మండలంలోని ఉపాధ్యాయులు సన్మానించారు. విద్యా శాఖలో విశిష్ట సేవలను అందించి నందుకుగాను పాఠశాల విద్యా శాఖ తరుపున గణతంత్ర దినోత్సవ విశిష్ట సేవా అవార్డు పొంది, కొండాపురం మండల విద్యాశాఖ అధికారిగా సమర్థవంతంగా పనిచేస్తూ మంచి పేరు తెచ్చుకున్న కత్తి రవికుమార్‌ని మండల ఉపాధ్యాయ అందరి తరపున శుక్రవారం మధ్యాహ్నం సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు , ఉపాధ్యాయ సంఘ బాద్యులు పాల్గొన్నారు.

ముత్యాలపాడులో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి

విశాలాంధ్ర -లింగసముద్రం : మండలంలోని ముత్యాలపాడు పంచాయతీలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని మండల పార్టీ అధ్యక్షులు వేముల గోపాల్ రావు ఆధ్వర్యంలో శుక్రవారం జరిగింది. పలువురు పార్టీ నాయకులు, ముత్యాలపాడు, ముత్తంవారిపాలెం గ్రామాల్లో ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గోపాలరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎంతటి దారుణమైన పరిస్థితులు ఉన్నాయో ప్రజలంతా అర్థం చేసుకోవాలని, ఒక్క ఛాన్స్ అని నమ్మించి, జగన్మోహన్ రెడ్డి ప్రజలను పీడించుకు తింటున్నారని అన్నారు. వైసిపి పరిపాలనలో అన్ని రేట్లు పెరిగిపోయాయని, ఇసుకను దోచుకుంటున్నారని విమర్శించారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు లభించడం లేదని, ఉపాధి దొరక్క ప్రజలు వలసలు వెళుతున్నారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలంతా తెలుగుదేశం పార్టీని ఆదరించాలని, చంద్రబాబు నాయుడు తిరిగి ముఖ్యమంత్రి అయ్యి రాష్ట్రాన్ని బాగు చేస్తాడని చెప్పారు. అనంతరం ముత్యాలపాడు గ్రామంలో రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు యల్లావుల మాధవ, పార్టీ నాయకులు కంకణాల సుబ్బులునాయుడు, ఏపూరి పద్మారావు, బత్తల శ్రీనివాసులు, దశరధరామయ్య, కంకణాల రాఘవేంద్ర, మల్లెబోయిన మాలకొండరాయుడు, మండల ప్రధాన కార్యదర్శి పూరిమిట్ల మాల్యాద్రి, నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ నాయబ్ రసూల్, మండల తెలుగు రైతు అధ్యక్షుడు మద్దెల రామారావు, మండల బీసీ సెల్ అధ్యక్షుడు ముచ్చు కృష్ణయ్య, విశ్వనాథపురం సర్పంచ్ బొల్లినేని నాగేశ్వరరావు, నీలం బ్రహ్మారెడ్డి, కామినేని ప్రసాద్, బండ్లమూడి రామయ్య, ఇతర నాయకులు పాల్గొన్నారు.